విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 1, జనవరి 2024

ఆడుదాం ఆంధ్రపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదు..

• ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం.. • చిరుతల మల్లికార్జున

సమావేశంలో మాట్లాడుతున్న మల్లికార్జున

విశాలాంధ్ర–ఆత్మకూరు : ముఖ్యమంత్రి జగన్‌కు ఆడదాం ఆంధ్ర క్రీడలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదని, జిల్లాలో కరువు కోరల్లో చిక్కుకుని ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోలేదని.. ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వమని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున ధ్వజ మెత్తారు. ఆత్మకూరు మండల కార్యక్రమంలో భగత్‌సింగ్ కాలనీలో సీపీఐ కార్యాలయాన్ని ప్రారంభిం చారు. ముఖ్యఅతిథిగా మల్లికార్జున, కే.పోతులయ్య సీపీఐ ఆత్మకూరు మండలం కార్యదర్శి సనప నీళ్లపాల రామకృష్ణ శ్రీకాంత్ శివ, సరస్వతమ్మ నరేష్ వెంకట నారాయణ చలపతిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మల్లికార్జున మాట్లాడుతూ రైతు లను ఆదుకోవడంలో ఈ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఇబ్బంది పడుతున్న వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రాలేదని అందుకోసమే జిల్లాలో రైతుల ఆత్మహత్యలు ఎక్కువయ్యాయి అన్నారు. లక్షలాది రూపాయలు పంట నష్టం జరిగిందని లక్షకు రూ.30 వేల ప్యాకేజీ ప్రభుత్వం కేవలం ఎకరాకు రూ.6,800లు నష్టపరిహారం ఏమాత్రం సరిపోదు కావున కేరాఫ్ పైన ఫైనాన్స్ ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలన్నారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల హంద్రీనీవా హెచ్ఎల్‌సి కింద ఉన్న రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఐకట్టు కింద పంటలకు నీరు రాకపోవడంతో పంటలు ఎండిపోతున్నా కనికరం లేదన్నారు. అన్యాయం చేస్తున్న ఈ ప్రభుత్వం పతనాన్ని రైతులు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా రైతులకు ఆదుకోకపోతే ఈ ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం కార్యదర్శి బి.రామాంజనే యులు, గోవిందు, ఈశ్వరయ్య, తాతయ్య, కొండ, బేబీ, ఉల్లిగన్న, గోపాల్ నాయక్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు

ఈ ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదు

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున

విశాలాంధ్ర–రాయదుర్గం: రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు చేస్తున్న సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూసీచూడనట్లుగా పట్టీ పట్టనట్లుగా వ్యవహరించడాన్ని సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తోందని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున అన్నారు. మున్సిపల్ కార్మికులు చేపట్టిన రాష్ట్ర నిరవధిక సమ్మె ఆరవ రోజులో భాగంగా స్థానిక వినాయక కూడలి నుండి శిబిరం వరకు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టి రాష్ట్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మున్సిపల్ ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె పట్ల అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు ప్రచారా లను చేయడాన్ని మానుకొని తక్షణమే మున్సిపల్ కార్మిక సమస్యలు పరిష్కరిం చేందుకు చొరవ చూపాలని, లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లా యిస్ ఫెడరేషన్ నాయకులు రాము, తిప్పేస్వామి, మల్లేష్, తిప్పేరుద్ర, మైలా రప్ప, నరసింహులు, పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

వృద్ధునికి ఆర్థిక సహాయం...

విశాలాంధ్ర–తాడిపత్రి: తాడిపత్రి నివాసి జన సైనికుని అవ్వ అయిన వృద్ధు రాలు అనారోగ్యంతో బాధపడుతుండగా ఆది వారం జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కదిరి శ్రీకాంత్‌రెడ్డి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. సమస్య తన దృష్టికి రావడంతో ఆర్థిక సాయం అందజేశానని తెలిపారు.కార్యక్రమంలో జన సేన పార్టీ పట్టణ అధ్యక్షుడు నరసింహ ఆచారి నియోజకవర్గ నాయకులు, పట్టణ కమిటీ నాయకులు పాత కోట జనసైనికులు పాల్గొన్నారు. నందల పాడు యువత జనసేన పార్టీలో చేరారు.

జిల్లా తైక్వాండో సంఘం అధ్యక్షుడిగా జి.గోపాల్ రెడ్డి ..

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడిగా అడ్వకేట్ గోపాల్ రెడ్డి ఎంపికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఎస్.గురుస్వామి, కార్యనిర్వహన కార్యదర్శి కె.శాంతరాజ్, కోశాధికారిగా సి.సాయి తేజ ఉపాధ్యక్షుడు పి.బావాజీ, కె.విజయకుమార్, జె.మనీంద్ర, సంయుక్త కార్యదర్శులుగా బి.కేశవయ్య, సి.వెంకటేశులు ఈసీ మెంబర్లుగా బి.కృష్ణబాబు, అంజూమ్, సానియాలు ఎన్నికయ్యారు. ఈ సంఘం 2027 డిసెంబర్ వరకు అధికారికంగా కొనసాగుతుందని, రాష్ట్ర సంఘం గుర్తింపు కూడా లభించిందని గురుస్వామి తెలిపారు.

ఎస్పీ ఆదేశాలతో 'సివిల్ రైట్స్ డే'

చట్టాలు, పౌర హక్కులపై గ్రామీణులకు అవగాహన

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు జిల్లాలో పోలీసులు " సివిల్ రైట్స్ డే' (పౌర హక్కుల దినోత్సవం)ను నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సంబంధిత సి.ఐలు, ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులతో పాటు రెవెన్యూ, సాంఘిక సంక్షేమ శాఖ మరియు గ్రామ సచివాలయ కార్యదర్శులు సంయుక్తంగా వెళ్లి రాజ్యాంగం లోని చట్టాలు, పౌర హక్కుల గురించి ప్రజలకు అవగాహన చేశారు.

పారిశుధ్య కార్మిక సమస్యలు పరిష్కారం కోసం నిరాహార దీక్ష

విశాలాంధ్ర–పెనుకొండ: పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల ఆరవ రోజు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. పాద యాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ సమ్మె నిర్వహిస్తున్నామని, కార్యక్రమంలో రమేష్ బాబా వాలి, నగర పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు చిన్న వెంకటేష్, పెద్దన్న, గంగాధర్, వెంకట రాముడు, నారాయణ, ఇళ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు మునెమ్మ, దివ్యభారతి చిన్న వెంకటేష్, రిక్షా నర్సింహులు, తిప్పన్న , ముత్యాలు, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

జనసేన క్యాలెండర్ ఆవిష్కరణ..

విశాలాంధ్ర–కొత్తచెరువు: కొత్త చెరువులోని ధర్మవరం రోడ్డులో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో 2024 నూతన సంవత్సర క్యాలెండరును మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, జనసేన పార్టీ పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్ వీరు చేతులమీదగా ఆదివారం ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పల్లె రఘునాథ్‌రెడ్డిని, జనసేన పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ, జనసేన పార్టీల పొత్తు ఉన్నందున గెలుపు కోసం ఇరు పార్టీ నాయకులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్య దర్శి సామకోటి ఆదినారాయణ, మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, జనసేన పార్టీ మండల కన్వీనర్ పూల శివప్రసాద్, టీడీపీ, జనసేననాయకులు, పాల్గొన్నారు.

వివాహ కార్యక్రమంలో టీడీపీ అగ్ర నేతలు

విశాలాంధ్ర–శింగనమల: శింగనమల మండలం పెరవలి గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గోరంట్ల మారుతి నాయుడు కుమార్తె ఉమాదేవి వివాహానికి పలువురు నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇందులో శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు దాసరి గంగాధర్, మాజీ ఎంపీటీసీ కుల్లాయప్ప, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి బండి పరశురాం, బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి బండి పరశురాం, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి రంగస్వామి, శ్రీకాంత్, సోము తదితరులు ఉన్నారు.

స్వర్ణకారుల సంఘం అభివృద్ధే ధ్యేయం..

స్వర్ణకారుల సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సభ్యులు

విశాలాంధ్ర–తాడిపత్రి: పట్టణంలోని పెద్ద బజారులో ఉన్న స్వర్ణకారుల సంఘం కార్యాలయంలో ఆదివారం స్వర్ణకారుల సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా స్వర్ణకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఇస్మాల్ ఖాద్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణకారుల సంఘం సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి స్వర్ణకారుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్వర్ణకారులకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందజేసి తోడ్పాటు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నూతన స్వర్ణకారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌరవ సలహాదారులు ఎస్.వలి, ఎస్ఎండి. తాజుద్దీన్, కె.మక్బూల్, ఏ.రియాజ్ పట్టణ అధ్యక్షులు యు.జాకీర్ హుస్సేన్, సెక్రెటరీ ఏ.ఖాజా, ట్రెజరర్ టిఎం. షబ్బీర్, వైస్ ప్రెసిడెంట్, ఎస్.సలీమ్, ఎస్.బషీర్, జి.గౌస్ మోదీన్, జాయింట్ సెక్రెటరీ ఇస్మాయిల్, హెచ్. దాదావలి కమిటీ సభ్యులు, నజీర్, ఇర్ఫాన్, అహ్మద్, ఇబ్రహీం, నబి రసూల్, హుస్సేన్ పీరా, షేక్షావలి, ఖాజా, షబ్బీర్, సద్దాం, ఖాదర్, యాసీన్, ఎక్బాల్, హబీబ్, అల్తాఫ్, అబ్బు ఖాజా, నాగరాజు, షాకీర్, మనియార్ మఖబూల్ పాల్గొన్నారు.

పెరిగిన శ్రీ అయ్యప్ప స్వామి హుండీ ఆదాయం..

విశాలాంధ్ర–కణేకల్లు: కనేకల్ మండల కేంద్రం చెరువుకట్ట రోడ్డులో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆలయ అధ్యక్షులు నాగభూషణం, గురు స్వాములు నాగప్ప ఆధ్వర్యంలో ఆదివారం హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు నాగభూషణం మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుండి లెక్కింపు చేనందున ఈ సంవత్సరం హుండీ లెక్కింపు నిర్వహించామన్నారు. మొత్తం 96,860 రూపాయలు హుండీ ద్వారా ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఆలయం సంవత్సరం ఖర్చు దాదాపు లక్ష ఇరవై వేలు పైమాటే ఉంటుందని ఈ గుడికి ఆదాయం లేనందున ఈ డబ్బులు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్. సోమశేఖర్ రెడ్డి.కోశాధికారి సుధాకర్. ప్రసాద్ మల్లికార్జున కోరి శేఖర్ జియో ఉమేష్. ఆలయ అర్చకులు వినయ్ పాల్గొన్నారు.

స్థానికేతరులు వద్దు.. తిప్పేస్వామియే ముద్దు..

- వైసీపీ నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

విశాలాంధ్ర–మడకశిర : నాలుగు రోజులుగా మడకశిర ఇన్చార్జిగా స్థానికేతరులు వస్తారని జోరుగా ప్రచారం సాగుతున్న నేపథ్యంలో ఆదివారం స్థానిక పట్టణంలోని ఆర్ అండ్‌బి వసతి గృహంలో వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు మీడియా సమావేశాన్ని నిర్వహించి మడకశిరలో నెలకొన్న పరిస్థితుల గురించి వివరించారు. స్థానికేతర్లకు ఎవరికి టికెట్ ఇచ్చినా మడకశిర స్థానం పార్టీ కోల్పోవాల్సి వస్తుందని హెచ్చరించారు. స్థానికేతరుల వల్ల వైసీపీకి తీరని నష్టం కలుగుతుందని తెలిపారు. దీనిని హై కమాండ్ ఎంత తొందరగా గమనిస్తే పార్టీకి అంత మంచి జరుగుతుందని తెలిపారు. మడకశిర ఎమ్మెల్యే టికెట్‌ను ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామికి కాకుండా ఇతరులు ఎవరికి ఇచ్చిన పార్టీ ఓడిపోతుందని హెచ్చరించారు. కొత్తగా వచ్చే ఎవరైనా సరే నియోజకవర్గం మొత్తం తిరగాలంటే కనీసం ఒక సంవత్సరమైనా సమయం పడుతుందని, ఇలాంటి తరుణంలో కేవలం రెండు మాసాలు ఉన్న సమయంలో ఇతరులకు ఇంచార్జిగా పెత్తనం ఇస్తే కనీసం సర్పంచులు ఎంపీటీసీల పేర్లు తెలుసుకోవడానికి కూడా సరిపడదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సింగల్ విండో అధ్యక్షుడు రామిరెడ్డి,ఎంపీపీ కవిత సత్య నారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తనయుడు జయరాజ్, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లు నాగరాజు గౌడ్, అనిత వేణు,కౌన్సిలర్ నాగేంద్ర, వైస్ చైర్మన్‌లు కరణ్యా రాజశేఖర్ గారూ రామచంద్రారెడ్డి, వెంకట లక్ష్మమ్మ, కౌన్సిలర్లు మేఘన రమేష్, అన్సర్ ఖాన్, విక్రం, బలరాం, సిద్దప్ప, కోఆప్షన్ మెంబర్ ఫక్రుద్దీన్, సర్పంచులు ఆర్మీ మూర్తి, రంగనాథ్, నాగభూషణ్ రెడ్డి, చిన్నపరెడ్డి అంజిలి, మంజునాథ్, హరీష్, దొడ్డయ్యా, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

7న సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయండి

- మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర–ఉరవకొండ: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన మంచిని వివరించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో సామాజిక సాధికార బస్సు యాత్రను ప్రతిష్టాత్మకంగా ఈనెల 7వ తేదీన ఉరవకొండ పాతబస్టాండ్ ప్రాంతంలో చేపడుతున్నామని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ దేశ చరిత్రలోనే సామాజిక విప్లవం తెచ్చిన వ్యక్తి సీఎం జగన్ అని కొనియాడారు. పేదల స్థితిగతుల్ని మార్చేందుకు సీఎం జగన్ కృషి ఎంతో చేస్తున్నారన్నారు. ఈ యాత్రకు జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, మంత్రులు, విడుదల రజని, ఉషశ్రీ చరణ్, కారుమూరు నాగేశ్వర రావు, ఎంపి నందిగం సురేష్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, నేతలు హాజరవుతారని చెప్పారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర– తాడిపత్రి: పట్టణంలోని పోరాట కాలనీలో నివసిస్తున్న షేక్ షఫీ(బొంబాయి షఫీ) మూడు నెలల క్రితం అనారోగ్యంతో రెండు కిడ్నీలు చెడిపోయి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషయంపై ఆయన కుటుంబ సభ్యులు ఉమ్మడి గురు ప్రసాద్ సేవా ట్రస్టును సంప్రదించగా సేవా ట్రస్ట్ చైర్మన్ ఉమ్మడి గురు ప్రసాద్‌రెడ్డి స్పందించి మృతుని భార్య షేక్ జిలేకాకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశాడు. గురు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ న్యూ ఇయర్ వేడుకలు ఎంతో ఖర్చు చేసి జరుపుకుంటాం.. అలాంటిది కష్టాల్లో ఉన్నవారికి మనకు తోచినంత సహాయం చేస్తే బాధితులు ఆనందంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బొట్ల ప్రసాద్, శివారెడ్డి, జేసీబి రాజా,బీసీ అన్న,హుస్సేన్ భాష, మాబు వలి, రంగ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల అర్ధ నగ్న సమ్మె


తాడిపత్రిలో అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న కార్మికులు

విశాలాంధ్ర–తాడిపత్రి: పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఆదివారం సీఐటీయూ పట్టణాధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యం లో ఆరవ రోజు మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మె చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సంక్షేమ పథకాలు అందజేయాలని, జీవో నెంబర్ 7ను అమలు చేయాలని, పట్టణ విస్తీర్ణం అనుగుణంగా మున్సిపల్ కార్మికుల సిబ్బందిని పెంచాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనిపక్షంలో తమ నిరవధిక సమ్మె ఆపమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ కార్మికులు రామాంజనేయులు, గోపాలు, యాసీన్ పారిశుద్ధ కార్మికులు వన్నూరప్ప, శంకర్, రాముడు, లక్ష్మీదేవి ఇంజనీరింగ్ కార్మికులు మున్నేరు తదితరులు పాల్గొన్నారు.





విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 1, జనవరి 2024

మడకశిర వైకాపా ఎమ్మెల్యేగా డా.ఎం.తిప్పేస్వామిని ప్రకటించాలి

విశాలాంధ్ర-రొళ్ల: పదేళ్లుగా వైకాపా పార్టీ అభివృద్ధికి ఎంతో కృషిచేసిన 2019 ఎన్నికల్లో మడకశిర నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ ఎం.తిప్పేస్వామికి 2024 ఎన్నికల్లో వైకాపా తరపున మళ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మండల కేంద్రంలోని వైకాపా మండలాధ్యక్షుడు నరసింహారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు మోతి రామ్ నాయక్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ ఎం.తిప్పేస్వామి వైసీపీ పార్టీ కష్టకాలం నుండి పార్టీ కోసం కృషి చేసి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఐదు మండలాల్లో సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జెడ్పీటీసీ లుగా, వైకాపా తరపున గెలిచారని, ఇలాంటి వ్యక్తికి పార్టీ టికెట్ ప్రకటించకపోవడం చాలా బాధాకరం అన్నారు. అధిష్టానం మళ్ళీ పునర్ ఆలోచన చేసి డాక్టర్ ఎం తిప్పేస్వామికి ఎమ్మెల్యే టికెట్ ఇస్తే మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అవసరమైతే నియోజకవర్గంగా సర్పంచులు, ఎంపీటీసీలు రాజీనామాలకు వెనకాడబోమని హెచ్చరించారు. ఎవరు ఎన్ని కుతంత్రాలు చేసినా మరొక్కసారి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా తిప్పేస్వామిని గెలిపించుకొని తీరుతామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ అలుపనపల్లి శ్రీనివాస్, వైకాపా నాయకులు ఎర్రగుం ట్టేశ్వర, సోషల్ మీడియా కన్వీనర్ మహంతేశ్, సచివాలయ కన్వీనర్ శివన్న, వైయస్ సర్పంచ్ సీ.ఎం గట్టరవి, రామకృష్ణ, శివప్రసాద్, నరసింహా రాజు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి : మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని ఎర్రగుంట పట్టణ ఆరోగ్య కేంద్రంలో, పోతు కుంటలో ఆదివారం మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకమైన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం డిసెంబర్ 31వ తేదీ నుండి జనవరి రెండవ తేదీ వరకు మూడు రోజులు పాటు జరుగుతాయి. ఈ వేడుకల్లో కేతిరెడ్డి కాలనీ, పార్థ సారథి నగర్-1,2, ఎల్సికేపురం ఇందిరమ్మ కాలనీ సుందరయ్య నగర్ దుర్గానగర్-1,2 మారుతీ నగర్ టీచర్స్ కాలనీలో గల సచివాలయ పరిధిలోని వార్డు ప్రజలు పాల్గొన్నారు. డాక్టర్ సురేష్ కేంద్ర ప్రభుత్వ వాహనం ద్వారా ఏర్పాటుచేసిన వీడియో స్క్రీన్ ద్వారా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రయోజనాలను చూపించారు. తదుపరి మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, కౌన్సిలర్ మేడాపురం వెంకటేశులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రారంభించబడిన 17 పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమం ఎంతో ప్రయోజనాన్ని చేకూర్చిందని తెలిపారు. తొలుత లబ్ధిదారులచే అధికారులు సామూహికంగా ప్రతిజ్ఞ చేశారు. సాధికారతపై మహిళలకు భరోసాలో పీఎం ముద్రయోజన, పీఎం ఆవాస్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, ఆయుష్మాన్ భారత్ అణగారిన వర్గాలకు సామాజిక భద్రతలో భాగంగా జన్‌దన్ యోజన, జీవనజ్యోతి బీమాయోజన, రైతు సంక్షేమానికి భరోసా కార్యక్రమాలు, చారిత్రక ప్రదేశాలను పునరుద్ధరణ, అంకుర భారతం, ప్రగతి పదాన దూసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్ ప్రగతి వివరాలను తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేసిన 2024 క్యాలెండర్ విడుదల చేశారు. లబ్ధిదారులతో స్వయంగా మున్సిపల్ కమిషనర్ ముఖా ముఖిలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయా? లేదా? అని ఆరా తీశారు. కట్టెల పొయ్యి ఉన్నవారికి హెచ్.పీ గ్యాస్‌ను అందిస్తామన్నారు ప్రతిఒక్కరూ కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకున్నప్పుడే సుఖవంత మైన జీవితం లభిస్తుందని తెలిపారు. మానస నృత్య కళా కేంద్రం గురువు మానస శిష్య బృందం ప్రదర్శించిన నృత్యం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో 26వ వార్డు ఇన్చార్జ్ రాయపాటి రామకృష్ణ 25వ వార్డు మేడాపురం వెంకటేశులు, పోతుకుంట వార్డ్ కౌన్సిలర్ వెంకటరాముడు, మెడికల్ ఆఫీసర్ చంద్రిక, మున్సిపల్ ఈఈ సత్యనారాయణ డీఈలు-ప్రకాష్, వీరేష్, మున్సిపల్ మేనేజర్ ఆనంద్‌కుమార్, టీపీఓ. సాయి ప్రసాద్, టీపీఆర్ఓ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్లను తనిఖీ చేసిన డీఎస్పీ

శాంతిభద్రతల పరిరక్షణకు సిబ్బందికి దిశానిర్దేశం

విశాలాంధ్ర-అగళి : స్థానిక పోలీస్‌స్టేషన్‌ను పెనుకొండ డీఎస్పీ హుస్సేన్ పీరా ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను కేసుల వివరాలను ఎస్సై లావణ్యను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ అగళి మండలం చుట్టూ కర్ణాటక ప్రాంతం ఆవరించి వుండడంతో మట్కా గ్యాంబ్లింగ్, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలన్నారు. ఎవరైనా ఎక్కడైనా సాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీఎస్పీ వెంట సిఐ సురేష్ బాబు ఏఎస్‌ఐలు శ్రీరాములు బషీర్, జమేదార్ సూర్యప్రకాష్ కానిస్టేబుల్ రాజన్న ఉన్నారు.

విశాలాంధ్ర-గుడిబండ : గుడిబండ పోలీస్‌స్టేషన్‌ను పెనుగొండ డీఎస్పీ హుస్సేన్ పీరా సందర్శించారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. శనివారం ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పోలీస్ యంత్రాంగం కట్టుదిట్ట మైన ఏర్పాట్లు చేస్తున్నదని, అలాగే శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను అదుపులో తీసుకొని అలాంటి వారికి కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. అలాగే కార్యాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేసినట్లు తెలిపారు. మడకశిర సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్ బాబు, సబ్ ఇన్‌స్పెక్టర్ అన్యంముని ప్రతాప్, ఏఎస్‌ఐ చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్ రామాంజనేయులు, కానిస్టేబుళ్లు రఫిక్ భాష, చంద్రనాయక్, రామప్ప పాల్గొన్నారు.

ఓపెన్ పరీక్షల ఫీజు చెల్లించండి

విశాలాంధ్ర-ధర్మవరం: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీలో రెండవ, మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు3,5 సెమిస్టర్ పరీక్షల ఫీజులు జనవరి 17 లోపు చెల్లించాలని కోఆర్డినేటర్ కిరణ్ తెలిపారు. వారు మాట్లాడుతూ మూడవ సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి 16 నుంచి ఉంటాయని, 5 వ సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి 26 నుంచి జరుగుతాయని తెలిపారు. మరిన్ని వివరాలకు స్థానిక కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంప్రదించవచ్చునని తెలిపారు.

రైల్వే ప్రయాణికులకు అల్పాహారం అందజేత

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ధర్మవరం రైల్వే స్టేషన్లో ఆదివారం ఉదయం పుట్టపర్తికి వెళ్తున్న 200 మంది సత్యసాయిబాబా భక్తులకు సత్యసాయి సేవా సమితి, సత్యసాయి భజన మండలి వారు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ ప్రస్తుతం పుట్టపర్తికి రైల్వే అధికారులు రైలును రద్దు చేసినందున, ధర్మవరం వరకు రైల్లో వస్తారని, ఇక్కడి నుండి ఆర్టీసీ బస్సులలో పుట్టపర్తికి చేరుకుంటారని, ఆలోపే భక్తులకు అల్పాహారం పంపిణీ చేయడం మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు.

పోగొట్టుకున్న సూట్ కేసును భక్తురాలికి అందవేత... ఇటీవల ఓ రాష్ట్రానికి చెందిన ఓ భక్తురాలు పుట్టపర్తికి వెళుతూ ధర్మవరం రైల్వే స్టేషన్ లో దిగారు. అనంతరం తాను తెచ్చుకున్న లగేజీలతోపాటు ఒక లగేజీ ధర్మవరం రైల్వే స్టేషన్‌లోనే మరిచిపోయి పుట్టపర్తికి వెళ్లిపోయింది. అక్కడ సేవా కార్యక్రమాల్లో ఉన్న సేవాదళ్ సభ్యులు జనార్దన్, రవి గమనించి వివరాలను సేకరించుకొని, నేరుగా పుట్టపర్తికి వెళ్లి బాబా భక్తురాలికి ఆ సూట్ కేసు అందజేశారు. దీంతో ఆ భక్తురాలు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సైకో ప్రభుత్వానికి చరమగీతం పాడుదాం

- అన్ని శాఖల అధికారులను ఇబ్బందులు పెడుతున్నారు...
- అంగన్వాడీలకు సంఘీభావం తెలిపిన సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోనుగుంట్ల భూషన్

విశాలాంధ్ర-తాడిమర్రి: ఒక్క ఛాన్స్ పేరుతో అధికారం చేపట్టి అన్ని వర్గాలను నిలువునా ముంచిన సైకో ప్రభుత్వానికి చరమగీతం పాడుదామని ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ పిలుపునిచ్చారు. ఆదివారం తాడిమర్రిలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 20 రోజుల నుంచి చేపటిన సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి అనేక హామీలు ఇచ్చి నేడు ఉద్యోగులు వాటినే అడుగుతుండగా పట్టించు కోకుండా బెదిరింపులకు పాల్పడం ఏమిటని ప్రశ్నించారు. కచ్చితంగా అంగన్వాడీలకు ఇచ్చిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సర్పంచులకు రావాల్సిన నిధులను కూడా రాత్రికి రాత్రి దొంగలించిన ప్రభుత్వం అంటే వైకాపా ప్రభుత్వమేనని ఇలాంటి ప్రభుత్వం వల్ల క్షేత్రస్థాయిలో గ్రామాలు అభివృద్ధి చెందడం లేదన్నారు. కనీసం వీధిలైటు వేయడానికి కూడా డబ్బులు లేకపోవడం దౌర్భాగ్యం అన్నారు. ప్రస్తుతం అంగన్వాడీలు, పారిశుద్ధ్య కార్మికులు, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నప్పటికీ వారిని బజారు కీడ్చడం ఏమిటని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ప్రశ్నించారు. క్షేత్ర స్థాయిలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు ఏదో చేసినట్లు పగడ్బాలాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. తక్షణమే వీరి సమస్యలు పరిష్కరించాలని లేకపోతే రోజు ఉద్యమంలోకి పాల్గొంటామని హెచ్చరించారు.

ఆట పాటలతో నిరసన

విశాలాంధ్ర-అగళి : సమస్యలు పరస్కరించాలని కోరుతూ అంగన్వాడీ లు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె 19వ రోజుకు చేరుకొంది. ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఖో-ఖో, కబడ్డీ స్కిప్పింగ్‌తో పాటు పాటలకు నృత్యాలు చేస్తూ నిరసన తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తాము ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీని జగన్మోహన్‌రెడ్డి అమలు చేయాలని కోరారు.

20వ రోజు సైతం...

విశాలాంధ్ర-పెనుకొండ : అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 20వ రోజు ఆదివారం సమ్మెలో భాగంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆటపాటతో రాష్ట్ర ప్రభుత్వానికి సమస్యలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ బాబావలి, పెద్దన్న, గంగాధర్, వెంకట రాముడు, నారాయణ, అంగన్వాడీ వర్కర్స్ సమస్యలు పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెకు మద్దతుగా ఇళ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు ఊతప్ప తిప్పన్న హుస్సేన్‌సాబ్, మహిళా నాయకురాలు మున్ని, దివ్యభారతి, వర్షిని, జయంతి, రిహానా పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె ఉధృతం

విశాలాంధ్ర-ధర్మవరం: మా సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఆదివారం ఆరవ రోజు సమ్మెకు చేరుకోవడంతో, కార్మికులు సీఐటీయూ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహిస్తూ పట్టణ పురవీధుల గుండా గాంధీ సర్కిల్‌కు చేరుకుని అక్కడ మానవహారంగా ఏర్పడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తదుపరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ పెన్షన్ సౌకర్యం కల్పించా లని, హెల్త్ రిస్క్ అలవెన్స్‌లు త్వరగా చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి అయూబ్ ఖాన్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి రమణ, ఏఐటియు పట్టణ అధ్యక్షుడు పోలా లక్ష్మీనారాయణ, మున్సిపల్ కార్మిక సంఘం గౌరవ సలహాదారులు పెద్దక్క,వెంకటేశులు, కార్యదర్శి చెన్నకేశవులు, కోశాధికారి లక్ష్మీ ఓబలేశు, ఉపాధ్యక్షుడు ప్రసాద్, సహకార దర్శి ముకుంద, అవుట్సోర్సింగ్ ఇంజనీరింగ్ విభాగపు ఉద్యోగ కార్మిక సంఘం అధ్యక్షులు అద్ర మహేష్, ప్రధాన కార్యదర్శి బొగ్గు నాగరాజు, సహాయ కార్యదర్శి సాకే బాబు, కోశాధికారి అనిల్‌కుమార్, ఉపాధ్యక్షుడు దాసరి సురేష్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ముదిగుబ్బలో..

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బుక్కపట్నం ఎస్ఐ

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న తలుపుల ఎస్ఐ

విశాలాంధ్ర-ముదిగుబ్బ: విశాలాంధ్ర దిన పత్రిక క్యాలెండర్లను ఆదివారం ముదిగుబ్బ మండల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యతీంద్ర కార్యాలయంలో ఆవిష్కరించారు. సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు, విశాలాంధ్ర దినపత్రిక సత్యసాయి జిల్లా, చీఫ్ బ్యూరో జయ నందన్‌రెడ్డి, ముదిగుబ్బ రిపోర్టర్ దొడ్డప్ప, సీపీఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి తిప్పయ్య, ఆ పార్టీ సీనియర్ నాయకులు గుంజేపల్లి కిష్టయ్య, రామకృష్ణ, తుమ్మల చిన్నప్పలతో పాటు సీపీఐ పార్టీ మండల రైతు సంఘం నాయకులు గోనుగుంట్ల అమర్నాథ్ చౌదరి, టీడీపీ నాయకులు లింగుట్ల నారా యణస్వామి పాల్గొన్నారు. సీపీఐ మండల కార్యదర్శి చల్ల శ్రీనివాసులు మాట్లా డుతూ విశాలాంధ్ర దినపత్రిక గత 72 సంవత్సరాల నుంచి రాష్ట్రంలో మిగతా పత్రికల కంటే భిన్నంగా తనదైన శైలిలో ముందుకు దూసుకెళ్తున్నదని కొనియాడారు.

విశాలాంధ్ర-బుక్కపట్నం: విశాలాంధ్ర 2024 నూతన సంవత్సర క్యాలెండరును మండల కేంద్రంలో ఎస్ఐ నరసింహుడు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ 72 సంవత్సరాలుగా విశాలాంధ్ర పత్రిక వార్తలు ప్రచురిస్తూ ప్రజలలో విశేష ఆదరణ పొందిందని, మరింత అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక పోలీస్‌స్టేషన్ ఎస్ఐ మక్బూల్ భాష విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాస్తున్న పత్రిక విశాలాంధ్ర అని, ఇక అద్భుతమైన సీనరీస్‌తో అద్భుతంగా క్యాలెండర్‌ను చిత్రీకరించిందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సీపీఐ నాయకులు మండల కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా కౌన్సిలర్ సభ్యుడు హసన్, సిద్దయ్య, ఖాదర్ హుస్సేన్, హుస్సేన్ భాష, అశోక్ పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు...

విశాలాంధ్ర-పుట్టపర్తి: రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి గుమ్మనూరు జయరాం, కలెక్టర్ అరుణ్ బాబు రాష్ట్ర ప్రజలకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉప్పొంగిన ఉత్సాహంతో ప్రతి ఒక్కరూ కొత్త ఏడాదికి స్వాగతం పలకాలన్నారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఆ వెలుగులు ఏడాదంతా ఉండాలని కోరుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతిఒక్క సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలందరికి ఆరోగ్యం, ఐశ్వర్యం, సకల సంపదలు, సుఖ సంతోషాలు చేకూరాలన్నారు.

ఉచితంగా వివాహ సామగ్రి అందజేత

విశాలాంధ్ర-ధర్మవరం: మండలంలోని నామాల గ్రామంలో బి శ్రీనివాసులు, బెంగళూరు అరుణ్ కుమార్ నామాల శ్రీనివాసులు నుండి రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కొత్త దంపతులకు వివాహ వస్త్రాలతో పాటు ఉచితంగా తాళిబొట్టు, కాళీ మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ హిందూ ధర్మం ప్రకారం భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఒక్క కట్టుబాట్లు ఆచారాలు ప్రస్తుతం ఆధునిక ప్రపంచంలో ఆదర్శము కనుకనే వాటిని రాబోయే తరాలకు వాటి విలువ తెలపాలన్నదే మా ముఖ్యమని తెలిపారు. నూతన దంపతులతో పాటు ఆ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

పౌర్ణమి గరుడ సేవలో భక్తులు పాల్గొనండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో జనవరి 25వ తేదీ గురువారం సాయంత్రం 6 గంటలకు పౌర్ణమి గరుడ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ దాశెట్టి సుబ్రమణ్యం, ఆలయ ఈవో వెంకటేశులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గరుడసేవ కార్యక్రమం తిరుమల తిరుపతి దేవస్థానంలో నిర్వహించిన ప్రకారం ఇక్కడ కూడా నిర్వహిస్తున్నందుకు మాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ గరుడ సేవకు దాతలుగా శ్రీ అన్నమయ్య సేవా మండలి బృందం వారు నిర్వహించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజలు తర్వాత, సాయంత్రం 6 గంటల నుండి రాత్రి వరకు ప్రత్యేక వాహనలో పట్టణంలోని పలు వీధులలో ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. పౌర్ణమి గరుడ సేవా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య, అర్చకులు పాల్గొన్నారు.

ఉధృతమైన అంగన్వాడీ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర-ధర్మవరం: తమ సమస్యలు పరిష్కరించకపోవడంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని అంగన్వాడీలు సమ్మె మరింత ఉధృతం ఆదివారం నాటికి 20వ రోజుకు చేరుకున్నాయి. అంగన్వాడీ నాయకులు పోతక్క, దీన మాంచాలి దేవి, అనిత, కృష్ణవేణి, భువనేశ్వరి, లలిత మాట్లాడుతూ కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, గ్రాట్యూటీ రూ.5 లక్షలు అమలు చేయాలని, తదితర సమస్యలు పరిష్కరించేంత వరకు మా పోరాటాలు ఆగవని తెలిపారు. చర్చలకు పిలవడం.. మా డిమాండ్లను ఒప్పుకోకపోవడం ప్రభుత్వానికి పరిపాటి అయ్యిందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అహర్నిశలు కష్టపడి ప్రజల వద్దకు చేరుస్తున్న మాపై ప్రభుత్వం కక్ష ధోరణి మానుకోవాలన్నారు. లేనియెడల దశలవారీగా మా పోరాటాలను ఉధృతం చేసి మా సమస్యలను పరిష్కరించేలా కార్యాచరణ రూపొందిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అందరికీ జీవనోపాధి కల్పించడమే విశ్వదీప సేవా సంఘం ముఖ్య లక్ష్యం..

వ్యవస్థాపకుడు కోళ్ల మొరం చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: గ్రామీణ పట్టణ ప్రాంతాలలో గల పేదలకు అందరికీ జీవనోపాధిని కల్పించడమే విశ్వదీప సేవా సంఘం ముఖ్య లక్ష్యమని వ్యవస్థాపకులు కోళ్ల మొరం చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని శాంతినగర్‌లో గల విశ్వదీప సేవా సంఘం కార్యాలయంలో 11వ వార్షికోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధర్మవరం ఇస్కాన్ మందిరం మందిరం గురువు శ్రీకృష్ణ మాధవ దాస్ ప్రభువు విచ్చేశారు. తదుపరి కోళ్లమొరం చంద్రశేఖర్ రెడ్డి, అధ్యక్షులు గాజుల సురేష్, ఇస్కాన్ మందిరం మాధవదాస్ ప్రభు మాట్లాడుతూ ఈ సంఘం ద్వారా ఉచిత కుట్టు శిక్షణ, ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇస్తూ వందలాది మందికి జీవనోపాధికి తాము కృషి చేస్తున్నామని తెలిపారు.

అదేవిధంగా నేత్రదానం ద్వారా ఇప్పటివరకు దాదాపు 190 మందికి నేత్రదానం చేయించామని తెలిపారు. తదుపరి రక్తదానం ద్వారా బత్తలపల్లి ఆర్డిటి, పుట్టపర్తి సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, చుట్టుపక్కల ఆసుపత్రుల్లో అవసరమైన వారికి రక్తదానం చేశామని చెప్పారు. ప్రతిఒక్కరూ సేవాభావంతో పని చేసినప్పుడే ఏదో ఒక రూపాయి నా ఇతరులకు సహాయం చేయగలరని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కూడా భక్తి భావంతో సేవ చేసినప్పుడే మనకు సంతృప్తి తో కూడిన ఆనందం ఉంటుందని తెలిపారు. తొలుత కేకు కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో టీచర్ లక్ష్మీనారాయణ, సేవా సంఘం సభ్యులు ప్రభాకర్ రెడ్డి, జూజారు రఘు, ఓబులయ్య, మాధవ, కేశవరెడ్డి, ఆదినారాయణ, మధు, నాయుడు పాల్గొన్నారు.

22న అయోధ్య శ్రీరామ పవిత్ర అక్షింతల వితరణ

విశాలాంధ్ర-ధర్మవరం: 500 ఏళ్ల హిందువులు పోరాట ఫలితంగా భవ్యమైన దివ్యమైన రామ మందిరాన్ని అయోధ్యలో నిర్మించుకొని, 22 జనవరి 2024 శ్రీ రాములవారి ప్రాణప్రతిష్ఠ జరగబోవుచున్నదనీ అయోధ్య శ్రీరామ పవిత్ర అక్షింతల వితరణ ఉంటుందని విశ్వహిందూ పరిషత్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు పులిచెర్ల వేణుగోపాల్ పట్టణ అధ్యక్షుడు పోలిశెట్టి వెంగముని కార్యదర్శి దేవరకొండ రామానుజులు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ అయోధ్య శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారు, దేశంలోని ప్రతి కుటుంబానికి శ్రీరాముల వారి పవిత్ర అక్షింతలను దేవాలయ నమూనా చిత్రపటం, ప్రాణ ప్రతిష్ఠ ఆహ్వాన పత్రం చేర్చాలనే సంకల్పంతో, ఇప్పటికే ప్రతి గ్రామమునకు చేర్చిబడినవి అని తెలిపారు. జనవరి ఒకటో తారీకు నుంచి 5వ తారీఖు లోపు ప్రతి ఇంటికి కూడా ధర్మ రక్షా సమితి పేరుతో,శ్రీరామ సేవకులు అక్షింతలను వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రతి కుటుంబం కూడా జనవరి 22 ప్రాణ ప్రతిష్ఠ రోజు పండుగ చేసుకోవాలి అని, దగ్గరలో ఉన్న దేవాలయంలో పూజలు చేసి, ప్రసాద వితరణ చేయాలన్నారు. టెలివిజన్లో రాములవారి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం అందరూ కలిసి వీక్షించాలన్నారు. అదే రోజు సాయంత్రం ప్రతి ఇంటి ముందర అయిదు దీపాలు వెలిగించాలని, శ్రీరామ భక్తులందరూ కూడా పై కార్యక్రమాన్ని ఆచరించి, చుట్టుపక్కల వారితో ఆచరింపజేయాలని తెలిపారు. కార్యక్రమంలో సీకే వివేకానంద- అభియాన్ ప్రముఖులు పాల్గొన్నారు.

కురుబలకు న్యాయం జరిగేది టీడీపీలోనే

విశాలాంధ్ర-పెనుకొండ: కురబలకు న్యాయం జరిగితే టీడీపీ ప్రభుత్వ హయాంలోనే అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాష్ట్ర కురుబ కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్ సవిత అన్నారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పేరుకు మాత్రమే కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు మాత్రం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఎద్దేవా చేశారు. శనివారం కుప్పంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు కనకదాసు విగ్రహాన్ని ఆవిష్కరించి అనంతరం సభలో కురుబ కులస్తులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారని తెలియజేశారు. కురుబలను రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా పైకి తీసుకొచ్చి శక్తివంతంగా జాతిగా తయారు చేసే బాధ్యత టీడీపీ తీసుకుంటుందని, అధికారంలోకి వచ్చాక ఖాళీ భూములను అడవుల్లోనూ మేతకు భూములు కేటాయిస్తామని, గొర్రెల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు షి ఫామ్‌లో ఏర్పాటు చేస్తామని సబ్సిడీ రుణాలు కూడా ఇస్తామని, అదేవిధంగా గొర్రెల కాపర్లు ప్రమాదవశత్తు చనిపోతే రూ.10 లక్షల బీమా అందిస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని, ఎన్నికల్లో కురుబ కులస్తులు తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని తెలియజేశారు.

స్థానికేతరులు వద్దు తిప్పేస్వామి ముద్దు

విశాలాంధ్ర- గుడిబండ: స్థానికేతరులు వద్దు తిప్పేస్వామి ముద్దు అని రాధమ్మ, వైసీపీ మండల కన్వీనర్ డి.ఎల్ యంజర్ గౌడ్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో స్థానికులకు మాత్రమే ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని కోరారు. ఒకవేళ స్థానికేతరులకు అధిష్టానం ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే తమ పార్టీకే తీరని నష్టం జరుగుతుందన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ రత్నమ్మ శివకుమార్, సర్పంచులు రంగస్వామి, లక్ష్మీనారాయణ, కో ఆప్షన్ మెంబర్ తౌశిప్ పాల్గొన్నారు.